సంక్షిప్త వార్తలు

• నేడు ఎమ్మెల్యే కాసు, కలెక్టర్ శివశంకర్ పర్యటన

మాచవరం: మండలంలోని తురకపాలెం, మాచవరం గ్రామాల్లో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌లు ముఖ్య అతిథులుగా హాజరవు తారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లక్ష్మిరెడ్డి, ఎంపీడీవో వరప్రసాద్ తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని వారు కోరారు.

• ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం

గురజాల : ప్రజల సమస్యల్ని తక్షణం పరిష్కరించనున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ అన్నదాత మోహన శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని 12వ వార్డులో శుక్ర వారం ఆయన పర్యటించారు. వార్డుల్లో సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. కొన్ని బజారుల్లో సీసీ రోడ్లు, సైడు కాల్వల నిర్మాణం చేపట్టాలని నివాసితులు ఆయనకు విజ్ఞప్తి చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతిపాదనలు పంపా మని, త్వరలోనే రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు కమిషనర్ చెప్పారు. ఆయన వెంట వార్డు కౌన్సిలర్లు అంజిబాబు, బండి రవికుమార్ ఉన్నారు.

• పేద మహిళకు ఆర్థిక సాయం

దాచేపల్లి: మండలంలోని కేసానుపల్లికి చెందిన పేద మహిళ కరాటపు దానమ్మకి వారధి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగరం ఆనంద్‌కుమార్ శుక్రవారం రూ.14వే లతో పాటు రూ.10వేలు విలువ చేసే నిత్యావసర సరుకుల్ని సర్పంచ్ వినుకొండ కోటేశ్వరరావు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నేతలు వట్టిపు నాగేశ్వరరావు, షేక్ మస్తాన్‌వలి, స్థానికులు పాల్గొన్నారు.

• నేడు రెండో విడత ఇళ్ల పట్టాల పంపిణీ

పిడుగురాళ్ల: పట్టణంలోని వల్లెల గార్డెన్స్‌లో రెండో విడత ఇళ్ల పట్టాల పంపిణీని శని వారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ చింతా వెంకట రామారావు తెలిపారు. దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖ ర్‌రెడ్డి జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించాలని ఆయన శ్రేణులకు సూచించారు.

• చికిత్స పొందుతూ మహిళ మృతి

పిడుగురాళ్ల: మండలంలోని కరాలపాడుకు చెందిన కూడా కుమారి(40) గత నెల 15న మండలంలోని తుమ్మలచెరువులో విద్యుత్ తీగలు తగిలి ప్రమాదానికి గురైంది. ఆమె గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెం దిందని పట్టణ సీఐ పి.వి.ఆంజనేయులు తెలిపారు. భర్త భూమయ్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

కారెంపూడి: అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి (పీఆర్కే) తెలిపారు. కారెంపూడిలో 14వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు. చిరు జల్లులు పడుతున్నా పీఆర్కే గడప గడపకు వెళ్లారు. ఎస్ ఎస్పీ కాలనీలో తర్వాత మాచర్ల రోడ్డులో పర్యటించారు. ప్రభుత్వం ఇప్పటి వరకు చేకూ ర్చిన లబ్ధిని ప్రతి గడపలో వివరించారు. సం క్షేమం ఇలాగే కొనసాగడానికి, భవిష్యత్తులో మరింత మెరుగైన పాలన అందించడానికి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు తెలపాలని ఎమ్మెల్యే పీఆర్కే ప్రజల్ని


మహిళకు ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని వివరిస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

కోరారు. సమస్యల్ని జగనన్న సురక్ష కార్యక్రమం లో పరిష్కారం చేస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమావతు ప్రమీ లాబాయితేజానాయక్, జెడ్పీటీసీ సభ్యుడు షేక్ షఫీ, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అక్బర్, చల్లా వీర్లవరప్రసాదరావు, వైస్ ఎంపీపీ అమృతలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు బొమ్మిన సావిత్రి, షేక్ ఆరీఫ్, వేముల లింగయ్య, అంతరగడ్డ ఏసోబు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు కొంగర సుబ్ర హ్మణ్యం, బొమ్మిన అల్లయ్య, పార్టీ నాయకులు బత్తిన వెంకయ్య, కరాలపాటి సుబ్బారావు, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, ఉప సర్పంచ్ సూరె అంకారావు, అల్లు వెంకటేశ్వరరెడ్డి, పలిశెట్టి కోటేశ్వరరావు, పాతూరి రామిరెడ్డి, కొమ్ము చం ద్రశేఖర్, చీతిరాల కోటేశ్వరావు, గుండా శ్రీనివా సరావు, గుండా నరసింహారావు, సూరె సుబ్రమ ణ్యం, కొత్తా బ్రహ్మేశ్వరరావు, కొమెర పిచ్చెయ్య, బత్తిన వెంకయ్య, చింతల శ్రీను, జక్కా నరసిం హారావు, కిల్లా కాశీ, కాలె రాంబాబు, మర్రి శేషయ్య, జొన్నలగడ్డ శ్రీను, పెదకొదమగుండ్ల మాజీ సర్పంచ్ అల్లు వెంకటేశ్వరరెడ్డి, గురజాల రామారావు, కొత్తా కాశీరెడ్డి పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యలకు పరిష్కారం

దాచేపల్లి : ప్రజల సమస్యల పరిష్కారం కోసమే జగ నన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోం దని జెడ్పీటీసీ సభ్యుడు మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి తెలిపారు. మండలంలోని రామాపురం సచివాల యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రజల సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు.పలువురికి సర్టిఫికెట్లు అందించారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల దీర్ఘకా లిక సమస్యలు పరిష్కారమవుతున్నాయని జెడ్పీ టీసీ సభ్యుడు ప్రకాష్‌రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ టి. ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో శోభా రాణి, సీఐ సురేంద్రబాబు, సర్పంచులు కూసం నాగిరెడ్డి, గుర్రం సైదయ్య, ఎంపీటీసీ సభ్యులు ఆకూరి వెంకటరెడ్డి, ఆకూరి కాశిరెడ్డి, మాజీ సర్పం చ్ కర్నాటి సైదారెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఆకూరి వీరారెడ్డి పాల్గొన్నారు.

కారెంపూడిలో..

మండలంలోని పెదకొదమగుండ్లలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష గ్రామ సభకు 982 అర్జీలు వచ్చాయి. వాటిలో సాయంత్రం వరకు 450 అర్జీలను అధికారులు పరిశీలించి పరిష్కరించారు. కౌలు రైతు కార్డులు, ఆదాయం, కుల ధ్రువీకరణ


రామాపురంలో సర్టిఫికెట్ అందజేస్తున్న అధికారులు

పత్రాల్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారద, గ్రామ సర్పంచ్ మాదాసు శ్రీనివాస రావు, తహసీల్దార్ జి. శ్రీనివాస్, ఎంపీడీవో జి. శ్రీనివాసరెడ్డి, గ్రామ సచివాలయాల మండల కన్వీ నర్ అల్లు వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచులు మం దాళ్ల అంజిరెడ్డి, అల్లు వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

గురజాలలో..

జగనన్న సురక్షతో లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరు స్తోందని తహసీల్దార్ మీసాల దానియేలు తెలి పారు. నగర పంచాయతీ పరిధిలోని సచివాలయం - 3లో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 70మందికి వివిధ రకాల ధ్రువపత్రాలు అందించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ అన్నదాత మోహన శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు అంజిబాబు, బండి రవి కుమార్, చల్లా కాశీబాబు, మహంకాళీ యశోద దుర్గా, నారాయణపురం రవికుమార్ పాల్గొన్నారు.

రెంటచింతలలో..

మండలంలోని మల్లవరంలో సర్పంచ్ వడితే సోనమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్ర మాన్ని నిర్వహించారు. 74 మందికి ధ్రువీకరణ పత్రాల్ని అందించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ దాసరి చౌడేశ్వరి మాట్లాడుతూ సంక్షేమ పథకాల్ని పేదలందరికీ అందించడానికే సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్య క్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. కార్యక్ర మలో సర్పంచ్ వడితే సోనమ్మ, తహసీల్దార్ కట్టె కోట పుల్లారావు, మండల సచివాలయాల కన్వీ నర్ పమ్మి సీతారామిరెడ్డి, ఈవోపీఆర్డీ సీహెచ్. రామచంద్రరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కొత్తా నరేంద్రారెడ్డి, డెప్యూటీ తహసీల్దార్ జె.రాజా రావు, ఆర్ఐ డి. కాంతారావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

• నేడు వైఎస్సార్ జయంతి వేడుకలు

పిడుగురాళ్ల రూరల్: దివంగత మాజీ ముఖ్యమం త్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకల్ని మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వ హించాలని మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి తెలి పారు. నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన కోరారు.

రెంటచింతలలో..

వై.ఎస్. జయంతి వేడుకల్ని స్థానిక మాచర్ల-గుం టూరు ప్రధాన రహదారి వెంబడి నున్న కాంస్య విగ్రహం వద్ద ఉదయం 9 గంటలకు నిర్వహించను న్నట్లు వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన కార్యవర్గ సభ్యులు మోర్తల ఉమ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యకర్తలు, అభిమానులు పెద్దసం ఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

• పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

గురజాల: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని

సంక్షిప్త వార్తలు

పల్నాడు జిల్లా ఫారెస్టు అధికారి ఎస్. రామచం ద్రరావు తెలిపారు. మండలంలోని పులిపాడులో విద్యార్థులకు అటవీ రక్షణ.. వన్యప్రాణుల సంరక్ష ణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ మొక్కలు పెం చడం వల్ల గాలిలో ఆక్సిజన్ శాతం పెరిగి, పరిశుభ్ర తతో కూడిన వాతావరణం ఏర్పడుతుందని తెలి పారు. అనంతరం విత్తన బంతులు తయారీ, వాటి ద్వారా ఖాళీ ప్రదేశాల్లో మొక్కల పెంపకంపై అవ గాహన కల్పించారు. కార్యక్రమంలో మాచర్ల రేంజ్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

• ఘనంగా ఎమ్మార్పీస్ ఆవిర్భావ దినోత్సవం

రెంటచింతల: ఎమ్మార్పీస్ వ్యవస్థాపకులు మంద కృ ష్ణమాదిగ జన్మదినం, ఎమ్మార్పీస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహాజన సోషలిస్ట్ పార్టీ పల్నాడు జిల్లా నాయ కులు గడ్డిపర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ఎమ్మార్పీస్ పార్టీ జెండాను వీహెచ్‌పీఎస్ నాయకులు డేగల ఏసోబు ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపూరి అంబయ్య మాదిగ, తాళ్లూరి మరియబాబు, డేగల జక్రయ్య, డేగల యోబు, డి.మరియదాస్ పాల్గొన్నారు.

విజయపురిసౌత్‌లో...

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక అం బేద్కర్ సెంటర్‌లో ఊరే మార్క్ ఆధ్వర్యంలో శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్క్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎస్సీ వర్గీ కరణ తథ్యమని తెలిపారు. కార్యక్రమంలో బుర్ర కథ కళాకారుడు వంకాయల పాటి రామదాసు, నాగేంద్రబాబు, బీర్నిడి నాగేశ్వరావు, దానియేలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు

పిడుగురాళ్ల: విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ పి.వి.ఆంజనేయులు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ప్రైవేటు స్కూలు బస్సు డ్రైవర్లు, యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు కండిషన్‌లో ఉందో లేదో ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రవాణాశాఖ నింబంధనల్ని పాటించాలని ఆయన చెప్పారు.

ఉచిత వైద్య శిబిరంలో 325మందికి పరీక్షలు

నకరికల్లు: నరసరావుపేటలోని రాఘవేంద్ర హాస్పిటల్ ఆధ్వర్యంలో మండలం లోని కుంకలగుంటలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 325మం దికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. శిబిరంలో డాక్టర్ అనిరుధ్ ఫణి భార్గవ్ కనకగిరి, డాక్టర్ సత్యకృష్ణదీపిక దమ్మవళం సేవలందించారు.